# అభ్యర్థుల కదలికలపై నిరంతర నిఘా

**ప్రత్యేక బృందాలు.. పక్కాగా లెక్కలు**

**వారిమధ్యలోనే ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వీఎస్‌టీ టీంలు**

**నిత్యం అభ్యర్థుల సమావేశాలు,సభలు, చిత్రీకరణ**

**వారు ఖర్చుచేసే డబ్బులపైనా ఎప్పటికప్పుడు లెక్కలు**

**నిర్ణీత పరిధి దాటితే చిక్కులు తప్పవని హెచ్చరికలు**



కన్నా ఎక్కువ సాగాదం.

హైదరాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వాహణ అత్యంత కీలకం. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ జరిగినప్పుడే ప్రజాస్వామ్య విజయవంతమవుతుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో ఓటర్లను ప్రలోభపెడితే ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుంది. దీనికి దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతిరూపాయి పక్కాగా లెక్కించడానికి ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. నిబంధనల ప్రకారం ఎమ్మెల్యే అభ్యర్థి గరిష్టంగా రూ.40లక్షల వరకు ఖర్చు చేయడానికి అవకాశం ఉంటుంది. నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి పోలింగ్ ముగిసే వరకు అభ్యర్థులు వివిధ రూపాల్లో చేసే ఖర్చును లెక్కించడానికి ఎన్నికల సంఘం వ్యయ పరిశీలన శాఖను ఏర్పాటు చేసింది. ఇందులో పనిచేసే పరిశీలకులకు భారత ఎన్నికల సంఘమే నియమిస్తుంది. వీరి ఆధ్వర్యంలో ఆయా నియోజకవర్గాల అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు, వివిధ బృందాల అధికారులు పనిచేస్తారు.

**ఫ్లయింగ్ స్క్వాడ్ టీం (ఎఫ్ఎస్‌టి) ..** ఈ బృందంలోని సభ్యులంతా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై అందిన ఫిర్యాదులు, సమాచారాన్ని పరిశీలిస్తుంటారు. మద్యం, నగదు, వస్తువులతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడంపై ఆరా తీస్తుంటారు. అభ్యర్థులు ప్రచార సమయంలో చేస్తున్న ఖర్చులు, ఇతరత్రా వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తుంటారు. ర్యాలీలు, బహిరంగసభ సమయాల్లో వీడియోలు తీస్తుంటారు.

**స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీం (ఎస్ఎస్‌టీ)..** ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాల్లో ఈబృందంలోని సభ్యులు విధులు నిర్వహిస్తుంటారు. వాహన తనిఖీల సమయంలో ప్రతి అంశాన్ని వీడియో ద్వారా రికార్డు చేస్తుంటారు. నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తూ పటున్టబడ్డ నగదు, మద్యం, ఇతరత్రా వస్తువుల సమాచారాన్ని రిటర్నింగ్ అధికారికి తెలియజేస్తారు. రూ.50వేల రూ.10వేలకు పైగా ఎన్నికల సామాగ్రి వాహనాల్లో లభ్యమైతే జప్తుచేస్తారు.

**వీడియో సర్వైలెన్స్ టీం (విఎస్‌టీ)..** స్టాటిస్టికల్ సర్వైలెన్స్ బృందంలో సభ్యుల మాదిరిగానే విఎస్‌టి సభ్యులు కూడా సభలు, సమావేశాలను రికార్డు చేస్తారు. ఏపార్టీ ఎప్పుడు. ఎక్కడ నిర్వహించిందనే అంశాలతోపాటు సమావేశాలు, ప్రచారానికి ఏర్పాటు చేసిన పోస్టర్లు, కటౌట్లు, బ్యానర్లు, నగదు , ఓటర్ల తరలింపునకు ఉపయోగించిన వాహనాలు, డ్రైవర్లు, ప్యాసింజర్లు, పార్కింగ్ చేసిన వాహనాలు, ఏర్పాటు చేసిన లైట్లు, కుర్చీలు, లౌడ్‌స్పీకర్లు ఇలా ప్రతి అంశాన్ని వీడియో తీస్తారు. ఎన్నికల వ్యయ సమయంలో వీటిని ఆధారంగా చూపించడానికి ఉపయోగిస్తారు.

**వీడియో వ్యూయింగ్ టీం (వివిటి)..** సర్వైలెన్స్ బృందాలు అందించిన వీడియో సిడిలను ఈ బృందాల సభ్యులు తనిఖీ చేస్తారు. ఎన్నికల నియమావళి అమలు, ఉల్లంఘన, ప్రతిరోజు చేపట్టే ప్రచారాలు, వ్యయాలు, అకౌంటింగ్ టీం ఖర్చుల వివరాలు, వ్యయాలు, అకౌంటింగ్ టీం అందించిన ఖర్చుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. అభ్యర్థులు ఖర్చులకు సంబంధించిన అన్ని వివరాలను అకౌంటింగ్ బృందాలు నమోదు చేస్తుంటాయి. ఈ బృందాలన్నీ వ్యయ పరిశీలకుల ఆధ్వర్యంలో పనిచేస్తాయి.



# హైదరాబాద్ వార్త

## టీటిడి బోర్డు ఎల్‌సి మెంబర్‌గా రాము

కంటోన్మెంట్, నవంబర్ 11 ప్రభాతవార్త: సికింద్రాబాద్, తుకారాంగేట్, ఈస్ట్ మారేడ్‌పల్లిలో నివాసం ఉంటున్న మడిపడిగె లార్వెన్ గ్రూప్ అధినేత, వి.బి.జి.పౌండేషన్ ఛైర్మన్ మడిపడిగె రాముకు టీటిడి బోర్డు ఎల్‌సి మెంబర్‌గా నియమితు లైయ్యారు. శనివారం మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాము మాట్లాడుతూ కోట్లు సంపాధించడం ముఖ్యం కాదని,కోట్ల మందికి మంచిచేసే మనసున్న వారికే దేవుడు అంకితం అవుతాడని నిరుపించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటిడి) తన సేవలు గుర్తించి బోర్డు ఎల్‌సి మెంబర్‌గా బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. టీటిడి అభివృద్ధికి ఎల్లప్పుడు తన సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## ఎరుకల జాతికి బతుకునిచ్చిన కేసీఆర్‌కే మా మద్దతు

**తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ వ్యవస్థాపకులు కుర్ర సత్యనారాయణ**



తెలంగాణ ఎరుకల సంఘం నగర కమిటీ నాయకులకు నియామకపత్రాలు అందిస్తున్న కె సత్యనారాయణ

సైఫాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త: ఎరుకల జాతిని గుర్తించి, ఎరుకల జాతికి బతుకు తెరువు కల్పించిన కేసీఆర్‌కే మా మద్దతు ఉంటుందని తెలంగణ ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ వ్యవస్థాపకులు, మాజీ ఎంఎల్‌ఏ కుర్ర సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఎరుకల సంఘం (కుర్ర) రాష్ట్ర కమిటీ, గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములు, ప్రధాన కార్యదర్శి లోకిని రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎరుకల వృత్తి అయిన పందుల పెంపకాన్ని నిర్వీర్యం చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ ప్రభుత్వం ఎరుకల జాతిని గుర్తించి, నిజాంపేటలో ఒక ఎకరం స్థలం కేటాయించి, ఐదు కోట్లతో ఆత్మగౌరవ భవనం నిర్మించారని అన్నారు. అంతేకాకుండా మా వృత్తిని పునరుద్ధరించేందుకు ఎరుకల ఎంపవర్‌మెంట్ స్కీం ప్రవేశపెట్టి 60 కోట్ల నిధులు కేటాయించి, 50వేల ఎరుకల కుటుంబాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఎరుకల జాతి మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా గవర్నర్ కోటా కింద ఎంఎల్‌సీ స్థానాన్ని, కూకట్‌పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కుతాడి రాములుకు అవకాశం ఇచ్చారని అన్నారు. ఎరుకల జాతిని అక్కున చేర్చుకుని ఇన్ని అవకాశాలు ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీకి కృతజ్ఞతతో ఎరుకల సామాజిక వర్గం అందరూ ఓటువేసి, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్క ఎరుక సోదరుడు కృషి చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుతాడి రవికుమార్, ఉపాధ్యక్షులు ఎం.గోపాల్, నాగులు, హెచ్ఎంటి పోచయ్య, వనం రమేష్, మహిళా అధ్యక్షురాలు కూరాకుల శ్యామల, డి.సత్యనారాయణ, కాశి, సాయి, కెంసారం యాదగిరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే నిరుద్యోగులకు న్యాయం

**మాజీ ఎంపి వి.హనుమంతరావు**



హైదరాబాద్, నవంబర్ 11,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యగ యువతలో అభద్రతాభావాన్ని తొలగించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వర్ణిస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించే లక్ష్యంగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని కాంగ్రెస్ నేత మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ నిరుద్యోగ విద్యావంతుల సంక్షేమసంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ విద్యావంతుల కొరకు సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా చైర్మ న్‌గా హనుమంతరావు, అధ్యక్షుడిగా జి.రఘుసాయి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జయ రాజేష్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ విద్యావంతులు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు సిద్దంగా ఉన్నారని వీరంతా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చి గెలించాలని కోరుకుంటున్నారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే నిరుద్యోగ యువత జీవితాల్లో మార్పులు సంభవిస్తాయనిఉద్యోగ నియామకాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈసమావేశంలో జేఏసీ నాయకులు వి.వీరమల్లు, జె.రాంబాబు, ఎం.మహేష్, జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో ఓటర్ స్లిప్‌లు అందజేయాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం**



హైదరాబాద్, నవంబర్ 11,ప్రభాతవార్త: ప్రతి ఒక్క పోలింగ్ బూత్‌స్థాయి అధికారి తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్ళి ఓటరన్లను కలిసి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను అందజేయాలని హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ జిల్లా పరిధిలోని నాంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన బిఎల్‌వోలకు మెహిదీపట్నంలోని ఎంపిగార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ స్లిప్‌లు పంచేటప్పుడు రిజిస్ట్రర్‌లో రాజకీయపార్టీల ఏజెంట్ల సంతకాలు తీసుకుని,ప్రతి ఓటర్‌ను పరిచయం చేయసుకుని పోలింగ్ కేంద్రం వివరాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి ఓటరును కలిసి ఓటు వేయడానికి వచ్చే విధంగా వారిని చైతన్యపరచాలని, ఓటర్‌స్లిప్‌ల పంపిణీ నిష్పక్షపాతంగా చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఉన్న ప్రతిఓటరుపై బిఎల్వోలు అవగాహాన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ సహాయ కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ఓటింగ్‌శాతం పెంచడానికి కృషిచేయాలని, బిఎల్‌వోలు సెక్టార్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి లావణ్య, ఈఆర్‌వో ఆంజనేయులు ,ఏఆర్వోలు పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీసులు**

**చిక్కడపల్లి..** శాసనసభ ఎన్నికల సందర్భంగా చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను శనివారం ఇతర అధికారులతో కలిసి స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య పరిశీలించారు. బాగ్‌లింగంపల్లి లని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలోని కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కేంద్రాల వల్ల ఏర్పాటు చేయాల్సిన భద్రతా చర్యలు, ఎంత మంది సిబ్బంది కేటాయింపు, ఉన్న పరిస్థితులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ వెంట ఎస్ఐ సిహెచ్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా షాపుకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తి

**30 ఫీట్ల ఎత్తు వరకు ఎగిసి పడ్డ మంటలు**

**బాణాసంచా షాపుతో పాటు బుగ్గిపాలైన మెడికల్ షాపు, టెంట్ హౌస్‌లు**





బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని సన్‌సిటీ వద్ద బాణాసంచా షాపు నఉంచి భారీ ఎత్తున ఎగిసి పడుతున్న మంటల దృశ్యం

నార్సింగి, నవంబర్ 11 ప్రభాతవార్త : గుర్తు తెలియని వ్యక్తి అర్ధరాత్రి సమయంలో బాణాసంచా షాపుకు నిప్పు పెట్టి వెళ్లడంతో భారీ ఎత్తున మంటలు ఎగిసి పడ్డాయి. సుమారు రెండు గంటల పాటు అగ్నిమాపక శాఖ సిబ్బంది కష్టపడి మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని సన్‌సిటీ మేయిన్ రోడ్డు వద్ద దీపావళిని పురస్కరించుకొని ఓ వ్యక్తి బాణాసంచా షాపును ఏర్పాటు చేశాడు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఓ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి బాణాసంచా షాపులోకి నిప్పు పెట్టిన కర్రను విసిరేసి రోడ్డు దాటి వెళ్లాడు. ఈ సంఘటన అంతా పక్కనే ఉన్న షాపులోని సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యింది. సదరు వ్యక్తి వెళ్లిన 15.నిమిషాలలోనే షాపులోని పటాకులన్నీ భారీ శబ్ధం చేస్తూ పేలిపోయాయి. ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. అర్ధరాత్రి కావడంతో అంతా గాఢ నిద్రలో ఉన్నారు. మంటలు పక్కనే ఉన్న మెడికల్ షాపు, టెంట్ హౌస్ షాపులకు విస్తరించి అవి కూడా పూర్తిగా కాలి బుగ్గిపాలయ్యాయి.

రోడ్డుపై వెళ్తున వాహన దారులు సుమారు 30.ఫీట్ల ఎత్తు వరకు మంటలు ఎగిసి పడడం చూసి భయభ్రాంతులకు గురయ్యారు. 100.కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశారు. షాపులోకి వెళ్లి చూసిన యజమానులు తమ బాణాసంచా, మందులు, టెంట్ హౌస్ సామాగ్రి అన్నీ కాలిపోయాయని, సుమారుగా రూ.కోట్ల వరకు ఆస్తి నష్టం సంభవిం చిందని, ఇప్పుడు మేమంతా రోడ్డున పడ్డామని కన్నీరుమున్నీర య్యారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మమ్ములను ఆదుకోవాలని రోధిస్తున్నారు. లోన్లు తెచ్చి, అప్పులు తెచ్చి షాపులు నడుపుకుంటుం టే ఇలా ఒ దుండగుడి మూలంగా రోడ్డుపాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు.

## సికింద్రాబాద్ నుంచి బైక్ ర్యాలీతో విశ్వరూప సభకు తరలివెళ్లిన నేతలు

సికింద్రాబాద్ గ్రౌండ్‌లో తలపెట్టిన మాదిగ ఉప కులాల విశ్వరూప సభకు శనివారం సికింద్రాబాద్, వారసిగూడ, సీతాఫల్ మండి, బౌద్ధ నగర్, మెట్టుగూడ, అడ్డగుట్ట ప్రాంతాల నుంచి వందలాది మంది బిజెపి, దళిత సంఘాల నేతలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సికి ంద్రాబాద్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి మేకల సారంగపాని, కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి ఎన్.శ్రీగణేష్,బిజెపి నాయకులు హంసరాజ్, మోహన్, రాజేశ్వర్ రావ్ పాల్గొన్నారు.

## కిక్కిరిసి పోయిన మాదిగ విశ్వరూప మహా సభ



విశ్వరూప సభకు బైక్ ర్యాలీగా వెళ్తున్న సికింద్రాబాద్,బిజెపి, దళిత సంఘాల నేతలు

కంటోన్మెంట్, నవంబర్ 11 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తక్షనమే పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ శనివారం సికింద్రా బాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మాదిగ ఉప కులాల విశ్వరూప మహా సభకు లక్షలాది మంది మాదిగలు తరలి వచ్చారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళ నాడు, మహారాష్ట్ర, కర్నాటక, ఛతీసుగడ్ రాష్ట్రాల నుంచి మాదిగ ఉప కులాలు తండోప తండాలుగా తరలివచ్చారు. దీంతో సికింద్రాబాద్ జూబ్లీ బస్టేషన్, మారేడ్‌పల్లి,రైల్ నిలయం, తార్నాక, మెట్టుగూడ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ప్యారడైజ్, ప్యాట్నీ, బేగంపేట్, తిరుమలగిరి, లాల్ బజార్, బొల్లారం పరిసర ప్రాంతాలన్నీ జన సందోహంతో నిండిపోయింది. లక్షలాది మంది పరేడ్ గ్రౌండ్‌కు తరలి రావడంతో ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ అర్డర్ పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

### మోదీ సభకు భారీగా తరలి వచ్చిన మాదిగలు

**పార్కింగ్ స్థలాల నుంచి పాదయాత్రగా పరేడ్ గ్రౌండ్‌కు**

**మోదీ రాక సందర్భంగా పరేడ్ మైదానం వద్ద భారీ భద్రత**

**బేగంపేట..** సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో శనివారం నిర్వహించిన మాదిగల విశ్వరూప మహాసభకు రాష్ట్రం లోని నలు మూలల నుంచి భారీగా మాదిగ సోదరులు తరలి వచ్చారు.బస్సులలో వివిధ మార్గాల నుంచి వచ్చిన వారు పార్కింగ్ స్థలాల వద్ద బస్సులను,వాహానాలను నిలిపి వేసి అక్కడి నుంచి (పాదయాత్ర) నడుచుకుంటూ పరేడ్ మైదనానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.అనంతరం పరేడ్ గ్రౌండ్ లోనికి అనుమతించారు.భారీగా తరలి వచ్చిన జనంతో పరేడ్ మైదానం చుట్టు పక్కల రోడ్లన్నీ రద్దీగా మారాయి.మైదానం వద్ద ప్రధాని నరేంద్రమోదీ, మంద కృష్ణ మాదిగల కటౌట్లను ఏర్పాటు చేసారు.వేదిక స్పష్టంగా కనిపించేలా ఎక్కడి కక్కడ స్క్రీన్‌లు ఏర్పాటు చేసారు.సభా ప్రాంగణానికి ప్రధాని నరేంద్ర మోదీ చేరుకోగానే డప్పు దరువులతో ఘన స్వాగతం పలికారు.ప్రధాని నరేంద్ర మోదీ సభపైకి చేరుకొన్న వెంటనే మంద కృష్ణ మాదిగ ఆయన్ను ఆలింగనం చేసుకున్నారు.మోదీ రాక సందర్భంగా పలు మార్గాల్లో ట్రాఫిక్ ను దారి మళ్లించారు.ఈ సందర్భంగా సికింద్రాబాద్ నుంచి అమీర్‌పేట మార్గంలో కొద్ది సేపు ట్రాఫిక్ రద్దీ నెలకొంది.



సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన విశ్వరూప మహాసభకు హాజరైన ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు





ప్రధాని మోడీకి నమస్కరిస్తున్న మందకృష్ణ మాదిగ





టవర్ ఎక్కి నిరసన తెలియజేస్తున్న ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు

## దీపావళి వేళ పోలీసుల ఆంక్షలు

**శబ్దం వచ్చే టపాసులు.. నిర్ణీత సమయంలోనే కాల్చాలని ఆదేశాలు**

**12 నుంచి 15వ తేదీ వరకు ఆంక్షలు అమలు.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

హైదరాబాద్, నవంబర్ 11,ప్రభాతవార్త: దీపావళి అంటేనే పటాకుల మోత.. కాకరపు ల్లలు, చిచ్చు బుడ్లర, భూచక్రాలతో పాటు థౌజెండ్ వాలాలు, లక్ష్మీబాంబులు,సుతిల్ బాం బులు, చాక్లెట్ బాంబులు ..ఇలా పేర్లుఏవైనా ..మోత మోగిపోవాల్సిదే. ఇటుభూమి మీద పేల్చే బాంబులే కాదు...ఆకాశంలో పేలే పటాసులు కూడా పెద్దఎత్తున కాలుస్తుంటారు. ఎంత ఎక్కువ కాలిస్తే అంతక ఎక్కువగా ఎంజాయ్ చేస్తుంటారు. మరికొందరైతే ఎంత ఎక్కువ సౌండ్ చేసే బాంబులు కాలిస్తే వాళ్లది పైచేయి అన్నట్లుగా భావిస్తుం టారు. పండగరోజే కాదు.. ముందురోజు నుంచి మొదలై మళ్ళీ కార్తీక పౌర్ణమి వరకు పటాసులు పేలుతూనే ఉంటాయి. ఈక్రమంలనే హైదరాబాద్ పోలీసులు పటాసులు పేల్చడంపై ఆంక్షలు విధించారు. దీపావళి వేళ పటాకులు కాల్చే వాళ్లు..పెద్దపెద్ద శబ్దం వచ్చే పటాసులను రాత్రి 8గంటల నుంచి 10గంటల మధ్యే కాల్చాలని ఆదేశాలు జారీ చేశారు. జనాలు ఎక్కువగా ఉండే పరి సర ప్రాంతాల్లో ఎక్కువ శబ్దాలతో వచ్చే టపాసులు కొల్చొద్దని హైదరాబబాద్ సిపి సందీప్ శాండిల్యా ఆదేశించారు. ఈమేరకు ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఈ ఆంక్షలు 12వ తేదీనుంచి 15వ తేదీ వరకు అమల్లో ఉండనున్న ట్లు పేర్కొన్నారు. ఎవరైనా ఈఆంక్షలు ఉల్లంఘిస్తే ..కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. అయితే.. మోతాదుకు మించి పటాసులు పేల్చాటం వల్ల ..పర్యావరణం దెబ్బతింటుంది. గాలి, శబ్ద కాలుష్యం ఏర్పడుతా యని మూగజీవాలు ఇబ్బంది పడతా యని చాలా మంది వాదిస్తుంటారు. అసలే చలికాలం.. వాతా వరణం ఇప్పుడిప్పుడే మారుతండటంతో ఇప్పటికే చాలా మందితో జలుబులు, జ్వరాలు ప్రారంభమ య్యాయి. ఇక ఈ పటాకుల మోత వాటివల్ల వచ్చేపొగతో మరిన్ని కేసులు పెరిగే అవకాశం ఉండదని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు.



## విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రుల సమావేశం



**యాచారం నవంబరు11,ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలల తల్లిదండ్రుల సమావేశం శనివారం శంషాబాద్ ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులను కలిసి విద్యార్థి యొక్క ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ....విద్యార్థుల పట్ల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు.అనంతరం రాబోయే రెండు సంవత్సరాల కోసమై పేరెంట్స్ కమిటీని ఎన్నుకున్నారు.ఈ కమిటీ ప్రెసిడెంట్ యస్.సుధాకర్,వైస్ ప్రెసిడెంట్ ఎస్.కొండల్ రెడ్డి,జనరల్ సెక్రటరి సిహెచ్ రజిత,సభ్యులు వెంకటయ్య,భానుచందర్, వై.కుమార్,జి.యాదగిరి,ఎం.జయలక్ష్మి,కె.అనితలు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు ఎం.జైపాల్,(అసిస్టెంట్ మేనేజర్) పి.విజయ్,బి.రాజు,తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సాయం

**కడ్తాల్,నవంబరు 11 ప్రభాతవార్త :** కడ్తాల్ పట్టణానికి చెందిన కొప్పు లింగయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందినాడు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి స్థానిక నేతలతో కలిసి లింగయ్యను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు బాచిరెడ్డి, నరెందర్‌రెడ్డి, మాదారం గణేష్‌గౌడ్, రైతు కో ఆర్డినేటర్ నరసింహ, మాజీ సర్పంచ్ చెన్నయ్య, బిఆర్ఎస్ నరసింహ, మాజీ సర్పంచ్ చెన్నయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు క్యామ వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్, గురిగిల్ల రామచంద్రయ్య, సిద్ధిగారి వెంకటేష్, మూడరవి, గూడెపు మహేష్, ముత్తి శ్రీరాములు, శ్రీశైలం, కంబాలపల్లి అంజి, రాయింటి సురేష్, పోతగల్ల మహేష్, కంబాలపల్లి శ్రీకాంత్, సందీప్, కాలేశ్రీను, రాయికంటి బాబులు, సిద్ధిగారి సురేష్, వేణు, మహేష్, రాఘవేందర్, మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



మహిళలకు కుట్ట మిషన్లు అందజేస్తున్న చెన్నకేశవ్‌రెడ్డి

**కడ్తాల్,నవంబరు 11 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ వారి ఆధ్వర్యంలో మహిళలకు చేయూతనందించాలనే లక్ష్యంతో కుట్టు మిషన్లను అందజేస్తున్నట్లు ఎల్‌సిఐ కో ఆర్డినేటర్ జి.చెన్న కిషన్‌రెడ్డి అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్ బాలాజీనగర్ రాఘవేందర్ రష్మితారెడ్డిల కుమారుడు సాయినిక్షిత్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా మహిళలకు కుట్టుమిషన్లను అందజేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్ జి.సుధాచెన్న కిషన్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, చేగూరి వెంకటేష్, రాజు, మహేష్, డా. రమేష్, పిఆర్‌ఓ పాషా పాల్గొన్నారు.

## ప్రజల కోసం పని చేసే ఆనంద్‌ను మరోసారి ఆశీర్వదించండి

### -బీఆర్ఎస్ నాయకులు నర్సిములు



మోత్కుపల్లి గ్రామంలో ఎన్నికల భాగంగా ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**కోట్‌పల్లి,నవంబరు 011, ప్రభాతవార్త :** వికారాబాద్ నియోజక వర్గంలో ఉండి ఎల్లప్పుడు ప్రజల కోసమే ఆహర్నిశలు పనిచేసే బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు యం,నర్సిములు అన్నారు.శనివారం కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఎన్నికల భాగంగా ఇంటింటికి వెళ్ళి బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని ఓటర్లును కోరారు. వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు,ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు యస్,అశోక్ ,యువ నాయకులు మహేష్ బి,రాము లు, బాలు, సందేష్, పి,రాములు, జి,స్వర్థంరాజు, బి,మధు, పుల్‌మద్ది నర్సిములు, మల్లేష్, యన్,ప్రేమ్‌కుమార్, పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ పరామర్శ

**బంట్వారం,నవంబరు 11,(ప్రభాతవార్త) :** బంట్వారం మండల కాంగ్రేస్ పార్టీ అద్యక్షుడు వెంకటేశం కూతురు శ్రావణి మృతిచెందడంతో, శనివారం మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ వారి కుటుంబాన్ని సందర్శించి, తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. మండల కేంద్రానికి చెందిన శ్రావణిని గత రెండేళ్ల క్రితం పెద్దేముల్ మండలంలోని జొనగామలోని తన బందువుల ఇంటికి పెళ్ళి చేసి ఇచ్చారు. అయితే కొన్ని రోజులుగా ఆమె అనారోగ్యంతో బాద పడుతుండగా నగరంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమే చికిత్స పొందుతు శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్నా మాజీ మంత్రి జొనగామాలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని వారిని పరమార్శించారు. ఈయన వెంట మండల నాయకులు ఉన్నారు.



పార్టీ అధ్యక్షుడు వెంకటేశంను పరామర్శిస్తున్నా మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

# పతి కోసం..సతి ప్రచారం..

**-సాదరంగా స్వాగతించిన కాలనీ ప్రజలు**
**-పూల వర్షం కురిపించి డాక్టర్ సబితకు ఆహ్వానం పలికిన మహిళలు**



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత

**వికారాబాద్,నవంబర్ 11, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను గెలిపించాలని ఆయన సతీమణి డాక్టర్ సబితా ప్రతినిత్యం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి, రిక్షా కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె రాకను పురస్కరించుకుని కాలనీలోని మహిళా ఓటర్లు పూల వర్షం కురిపించి, మంగళహారతులతో సాదరంగా ఆహ్వానం పలికారు. ప్రతి ఇంటికి వెళ్ళి బొట్టు పెట్టి మరీ తన భర్తను గెలిపించాలని మహిళా ఓటర్లను కోరారు. ఓటర్లు సైతం సబిత ను ఆడపడుచులా భావిస్తూ పూలు చల్లి నుదిటన తిలకం దిద్ది ఆనంద్‌ను గెలిపించేందుకు మద్దతు ఇస్తూ బీఆర్ఎస్ కు జేజేలు పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ సబితా మాట్లాడుతూ, తల్లి కడుపులో శిశువు పూనినప్పటి నుంచి వృద్ధుల వరకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏదోఒక సంక్షేమ పథకం చేరిందని ఆమె తెలిపారు. లబ్ది పొందిన ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ కు ఓటు వేసి కృతజ్ఞత తెలుపుకోవాలని సూచించారు. డాక్టర్ మెతుకు ఆనంద్ ఎమ్మెల్యేగా, వైద్యుడిగా ఈ ప్రాంత ప్రజలకు సేవ చేశారని ఆమె గుర్తు చేశారు. గతంలో అత్యవసర వైద్య సేవలు కావాలంటే హైదరాబాద్ నగరానికి వెళ్ళాల్సి వచ్చేదని, ఎమ్మెల్యే ఆనంద్ కృషి వల్లే ప్రభుత్వ మెడికల్ కళాశాల వికారాబాద్ వచ్చిందని అన్నారు. అత్యవసర సేవలు సైతం నియోజకవర్గ ప్రజలతో పాటు, జిల్లా ప్రజలకు సైతం అందుతాయని తెలిపారు. ఆనంద్ ఎక్కడో పుట్టిన వారు కాదని, స్థానికుడన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తించుకుని, స్థానిక నాయకుడైన మెతుకు ఆనంద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రకళ, కౌన్సిలర్ లంక పుష్పలతారెడ్డి, నాయకులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి రంజీత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

**బంట్వారం,నవంబరు 11,(ప్రభాతవార్త) :** మండల పరిధిలోని తోరుమామిడి గ్రామంలో శనివారం సుమారు 50 మంది యువకులు, చేవేల్ల ఎంపీ రంజీత్‌రెడ్డి ఆద్వర్యలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ...ప్రతి యువకుడు స్వచ్చందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరెందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఎన్నోయేండ్లుగా దగాపడ్డ తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఇందుకు సీఎం కేసీఆర్ కృషి, అంకుటిత దీక్ష ఎంగానో ఉందన్నారు. అలాంటి నాయకున్ని మరో మారు ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం నేడు మనపైన ఎంతైన ఉందని తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరినవారిలో వార్డు మెంబర్ మాదవరెడ్డి, యువకులు దినాకర్, కమలాకర్, పండు, షాకీర్, సంజీవయ్య, శ్రీను, ప్రవీణ్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జిల్లా నాయకులు బల్వంత్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మబ్బు రాజు, యువజన విభాగం అద్యక్షుడు బలవంత్ అలీయస్ రాజు, సుదాకర్‌గౌడ్, అమృత్ తదితరులు పాల్గొన్నారు.



తొరుమామిడిలో ఎంపి రంజీత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్,నవంబర్ 11, ప్రభాతవార్త:** జిల్లాలో జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణ రెడ్డి తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాల వారిగా తుది ఓటరు జాబితాను కలెక్టర్ శనివారం విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా 9 లక్షల 60 వేల 376 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 4,77,528 మంది పురుషులు, 4,82,808 మంది మహిళలు, 40 మంది ట్రాన్స్ జెండర్ల ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పరిగి నియోజక వర్గంలో 2,59,422 మంది ఓటర్లు ఉండగా, అందులో 1,31,163 మంది పురుషులు, 1,28,250 మంది మహిళలు, 9 మంది ట్రాన్స్ జెండర్ల ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో 2,28,253 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 1,13,919 మంది పురుషులు, 1,14,321 మంది మహిళలు, 13 మంది ట్రాన్స్ జెండర్ల ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. తాండూర్ నియోజకవర్గంలో 2,36,076 మంది ఓటర్లలో 1,15,143 మంది పురుషులు, 1,20,927 మంది మహిళలు, 6 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారన్నారు. కొడంగల్ నియోజకవర్గం లో 2,36,625 ఓటర్లు ఉన్నారని, వీరిలో 1,17,303 మంది పురుషులు, 1,19,310 మంది మహిళా ఓటర్లు ఉండగా, 12 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు ప్రాముఖ్యతను తెలుసుకొని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## గిరిజన విద్యార్థి సంఘం పేరుతో మోసాలకు పాల్పడితే సహించేది లేదు

### -గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

**కుల్కచర్ల నవంబర్ 11,ప్రభాతవార్త :** గిరిజన విద్యార్థి సంఘం పేరుతో గిరిజనులను మోసం చేస్తే సహించేది లేదని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అద్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి తెలంగాణ మలిదశ ఉద్యమం నుండి గిరిజన విద్యార్థి సంఘం గిరిజనుల,ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిందని ఏనాడు ప్రభుత్వానికి వత్తాసు పలుకకుండా విద్యార్థుల తరుపున పోరాడుతూనే ఉందని ఆయన తెలిపారు.తండాలను గ్రామ పంచాయతీలుగా 10శాతం రిజర్వేజన్లు సాదించడంలో కూడా గిరిజన విద్యార్థి పంఘం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింతర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హమీలు పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. గిరిజనులకు మూడెకరాల వ్యవసాయ భూమి,ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్రూమ్‌లు కేజిటు పిజి ఉచిత విద్య,పీజు రీఎంబర్స్‌మెంట్,మెస్ చార్జిలు పెంచటం,గిరిజన యూనివర్సిటి వంటి పథకాలు పేపర్లలోనే మూలుగుతున్నాయని అన్నారు.చిన్న వేదికగా ప్రారంభమయిన గిరిజన విద్యార్థి సంఘం ఒక ప్రశ్నించే గొంతుకగా మారిందని ఏరాజకీయ పార్టీకి వత్తాసు పలుకకుండా కేవలం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై అహర్నిషలు కృషి చేస్తుందని తెలిపారు.ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో గిరిజన విద్యార్థి సంఘం ముసుగులో కొంతమంది ఇందల్ రాథోడ్,వెంకట్ బంజారా వంటి జాతి ద్రోహులు రాజకీయ నాయకులకు అమ్ముడుపోయి ఒక పార్టీకి ప్రచారం నిర్వహిస్తున్నారని తండాలలో, గిరిజన నాయకుల దగ్గర గిరిజనులకు ఓటు వెయ్యొద్దు అని ప్రచారం చేస్తున్నారని తెలిపారు.వారికి గిరిజన విద్యార్థి సంఘానికి ఎలాంటి సంభందం లేదని వారి మాటలు నమ్మి గిరిజనులు మోసపోరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గణేష్ నాయక్,అంబర్‌సింగ్ నాయక్,రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన విద్యార్థి సంఘం నాయకులు

## కాంగ్రెస్‌కు అధికారమిస్తే రాష్ట్రం అంధకారమే : ఎమ్మెల్యే ఆనంద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్



ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

**మర్పల్లి నవంబర్ 11 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారం ఇస్తే రాష్ట్రం అంధకారం అవుతుందని 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో జరుగని అభివృద్ధి బీఆర్ఎస్ పాలనలో జరిగందని వికారాబాద్ ఎమ్మెల్యే డా,మెతుకు ఆనంద్ అన్నారు. మర్పల్లి మండలంలో శనివారం తుమ్మలపల్లి,దార్గులపల్లి, నర్సాపూర్, బిల్‌కల్, మల్లికార్జునగిరి, నర్సాపూర్, చిన్నతాం డా,పెద్దతాండాలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు గ్రామాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. అభిమానులు,కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే,ఆనంద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో గ్రామాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు దక్కిందన్నారు రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.అధికార దాహం తో కల్లీ,బొల్లీ మాటలు చెపే కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేశారో రాష్ట్రాభివృద్ధి మరో 20 సంవత్స రాలు వెనక్కి పోతుందని అన్నారు.మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్రాం అభివృద్ధితో పాటు ప్రజలకు మరిన్నీ సంక్షేమ పథ కాలు అందుతాయని అన్నారు.బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి తనను ఆశ్వీదించాలని ఎల్లవేళలా గ్రామాభివృద్ధి, ప్రజా, ప్రజాసంక్షేమానికి కృక్షిచేస్తానని అనారు. ఈసమావేశంలో జడ్పిటీసి మధుకర్, ఎంపీటీసి,బట్టు లలితరమేష్, మోహన్‌రెడ్డి, పార్టీ అద్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్‌గుప్త, మదు ,రాచన్న, పలువురు నాయకులు ,సర్పంచ్‌లు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక ఆర్థిక బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

### -ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షుడు సదానందగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయు సంఘం నాయకులు.

**కొడంగల్,నవంబర్11,ప్రభాతవార్త :** శ్రీ విద్యా టెక్నో పాఠశాల కొడంగల్‌లో ఎస్టీయు వికారాబాద్ జిల్లా శాఖ వార్షికకౌన్సిల్ సమావేశంను జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.జిల్లా ప్రదానకార్యదర్శి శ్రీనివాస్‌రావు సంఘం కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు.రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ డీఏ,పీఆర్సీ ,సరెండర్ లీవు,ఎన్‌క్యాష్ మెంట్,వైద్య బిల్లులు,జిపిఎఫ్,టీఎస్ జిఎల్‌ఐ,రుణాలు క్లెయిమ్స్ వంటి వివిధ రకాల బిల్లులు చాలా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు చెల్లింపులు చెయాలన్నారు.భాషా పండితుల అప్‌గ్రేడ్‌షన్‌కు సంబంధించి సూపర్ న్యూమరి పోస్టులను సృష్టించి న్యాయం చేసి సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు.సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరిస్తామని,ప్రతి నెల ఒకటవ తేదిన జీతాలు చెల్లిస్తామని పార్టీలు తమ ఎన్నికల మ్యానిపెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు.2023-25 సంవత్సరాని జిల్లా అధ్యక్షులుగా వేణుగోపాల్,ప్రధానకార్యదర్శిగా ఎండి షఫీ,ఆర్థిక కార్యదర్శిగా రాజేష్,రాష్ట్ర కౌన్సిలర్‌గా బసిరెడ్డి,పవన్‌కుమార్,శ్రీనివాస్ రావులను నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి గోవర్ధ న్‌రెడ్డి, పరిశీలకులు పరమేష్ తెలిపారు.కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కవిసమ్మేళనంలో మల్లాపూర్‌వాసుకి అరుదైన గౌరవం



అవార్డు అందుకుంటున్న నరసింహ

**కొత్తూర్, నవంబర్ 11, ప్రభాతవార్త :** కవి సమ్మేళనంలో కార్యక్రమంలో కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కవి నరసింహకు అరుదైన గౌరవం దక్కింది. శనివారం రవీంద్ర భారతిలో తెలుగు భాషా సంస్కృతి వారి ఆధ్వర్యంలో జరిగిన కవిసమ్మేళనంలో శ్రీసంస్కృతి శాఖ అధ్యక్షులు రమణాచారి, తెలుగు భాషా శాఖ అధ్యక్షులు గౌరీ శంకర్ సంస్థ అధ్యక్షులు చిక్కా రామదాసు చేతుల మీదుగా కవి నరసింహను ఘనంగా సన్మానించి షీల్డ్‌ను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కవి సమ్మేళనంలో నాకు ఆరుదైన గౌరవం దక్కినందుకు చాలా గర్వంగా ఉందన్నారు.తను రాసిన ఎన్నో నవలలు ఎంతోమందికి స్ఫూర్తినిచ్చాయన్నారు.

## ఇల్లూరు క్రాంతి కుమార్‌కు గురుస్పందన అవార్డు



అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు

**కొడంగల్,నవంబర్11,ప్రభాతవార్త :** పాతకొడంగల్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఇల్లూరు క్రాంతికుమార్ గురుస్పందన అవార్డు.ప్రతిపేద,మధ్యతరగతి విద్యార్థికి సైతం విలువలతో కూడిన నాణ్యమైన ఉచిత విద్యాను అందించినందుకు టీఎల్ఎం విరివిగా పాఠశాలలో ఉపయోగించినందుకు గురుస్పందన పురస్కారం 2023 అవార్డు ఇస్తున్నట్లు స్పందన ఇంటర్‌నేష్నల్ పౌండేషన్ డైరేక్టర్ సాముల్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళీ సాంస్కృతిక కార్యక్రమాలు



విద్యాకిరణ్ స్కూల్‌లో దీపావళీ వేడుకలు నిర్వహిస్తున్న విదా ్యర్థులు

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని విద్యాకిరణ్ హైస్కూల్‌లో దీపావళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీపావళీ పండుగ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తి, ఆధ్యాత్మికత, పండుగ ప్రాధాన్యతను తెలియజేస్తూ నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప ండుగల విశిష్టతను తెలియజేస్తూ స్కూల్‌లో విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బాణాసంచా కాల్చి దీపావళీ వేడుకలను ఉత్సాహంగా జరిపారు. స్కూల్ డైరెక్టర్ విపి.పుష్పలత, కరస్పాండెంట్ పి.రమేష్, ప్రిన్సిపల్ ఎన్.సత్యనారాయణ, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దీపావళిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

### -జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** దీపావళి పర్వదినాన్ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఈ పండుగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకాంక్షించారు.ఆదివారం దిపావళి పండగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ గౌతమ్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండగ అంటే దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండగను జరుపుతామని అలాగే దీపావళి రోజున లక్ష్మీ,సరస్వతి పూజలు చేసి ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహలతో ఉంటారన్నారు.బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రజలు తమ ,తమ రంగాలలో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని కలెక్టర్ గౌతమ్ ఆకాంక్షించారు.

## నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి : జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి

**వికారాబాద్,నవంబర్ 11, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రిటర్నింగ్ అధికారులకు వచ్చిన నామినేషన్ పత్రాలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి అన్నారు. శనివారం నామినేషన్ల స్వీకరణ అనంతరం చేపట్టాల్సిన చర్యల పట్ల సంబంధిత ఎన్నికల అధికారులతో టెలికాన్ఫిరెన్స్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు నియోజకవర్గాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. రిటర్నింగ్ అధికారులకు వచ్చిన నామినేషన్లను క్షుణ్ణంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిశీలించాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా గుండెకాయ లాంటిదని, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలని అన్నారు. ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులను బిఎల్‌ఓ ల ద్వారా ఇంటింటికి పంపిణీ చేయాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ సక్రమంగా జరిగేందుకు బిఎల్‌ఓ లతో ముందుగా సమావేశం నిర్వహించుకోవాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సాయంత్రం వరకు నియోజకవర్గాల వారిగా పోస్టల్ బ్యాలెట్ కొసం ఫారం 12-డి స్వీకరించాలని సూచించారు. సి-విజిల్, ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అన్ని మున్సిపల్, గ్రామపంచాయతీల పరిధిలో ముద్రించిన హోర్డింగులు, పోస్టర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పారిశుధ్యంతో పాటు విద్యుత్తు త్రాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎవరు కూడా సెలవులలో వెళ్లకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరం మేరకు సిబ్బందితో సమావేశాలు నిర్వహించుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టెలికాన్ఫరెన్సు లో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి

## ఎల్‌బినగర్‌ను అగ్రస్థానంలో నిలుపుతా : ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త:** తనను మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే ఎల్‌బినగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి విషయంలో అగ్రస్థానంలో నిలుపుతానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావుతో కలిసి ప్రియదర్శిని పార్కులో వాకర్స్‌తో సమావేశమైన అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పార్కు బురదమయంగా ఉండేదని, తాను గెలిచిన తర్వాతే పార్కును అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని పార్కులలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో సరూర్‌నగర్ చెరువును సుందరీకరణ చేసి చిన్న చిన్న పడవలతో బోటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కారు గుర్తుకు ఓటువేసి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిలక్‌రావు, మహేందర్ యాదవ్, భాస్కర్, సత్యం, జై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ఊపిరిగా పని చేస్తున్న సబితమ్మను గెలిపించాలి : కార్తీక్‌రెడ్డి



బిఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు వేస్తున్న పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 11 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ ప్రజలను తన స్వంత కుటుంబ సభ్యుల్లాగా భావించి వారి సంక్షేమమే తన ఊపిరిగా పనిచేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ జాతీయ మీడియా స్పోక్స్‌పర్సన్ పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితారెడ్డి చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ఆకర్షితులైన మహేశ్వరంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు గుర్రం బిక్షపతి, కూన వెంకటేశ్ (చిరంజీవి) తదితరులు ఆమెకు మద్దతుగా కార్తీక్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబి కండువాలు వేసి స్వాగతించారు. అనంతరం కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వందలకోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేవలం సబితమ్మకే దక్కుతుందని అన్నారు. సిఎం కెసిఆర్ స్పూర్తితో అభివృద్ధి చేయడంతోపాటు నియోజకవర్గంలోని అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించిన సబితారెడ్డిని ఈ ఎన్నికల్లో ఓటర్లు ఆశీర్వదించి అభివృద్ధిని, సంక్షేమాన్ని కొనసాగేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కె.ప్రభాకర్, మహేశ్వరం వార్డు సభ్యుడు కూన ప్రవీణ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూన వెంకటేశ్, అల్లే శ్రీశైలం, గుర్రం బాలయ్య, శ్రీనివాస్, రాజు, మహేందర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిలబడే తనను గెలిపించండి: శ్రీరాములుయాదవ్



ప్రచారంలో ప్రసంగిస్తున్న అందెల శ్రీరాములు: పక్కన శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 11 ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని అందెల శ్రీరాములుయాదవ్ బడంగ్‌పేట్‌మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ కాలనీల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ బిజెపిఅధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆయన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు జెనిగె పద్మ అయిలయ్యయాదవ్, రామిడి మాధురివీరకర్ణారెడ్డి తదితరులతో కలిసి కాలనీల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు చెరువులు, పార్కులు కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. స్థానిక రాజీవ్ గృహకల్పవాసుల ఇళ్ల రుణాలను మాఫీ చేస్తామని హామీనిచ్చిన పాలకులు నిలబెట్టుకోలేదని ఆయన విమర్శించారు. ప్రజల పక్షాన నిలబడే తనను ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీధర్‌రెడ్డి, దడిగ శంకర్, రామిడి శూరకర్ణారెడ్డి, జక్కిడి జంగారెడ్డి, శివారెడ్డి, శశిధర్‌రెడ్డి, రవికాంత్, రవితేజ, మల్లికార్జున్, మల్లేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు : ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిఆర్



ఎం.పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న వివిధ పార్టీల నేతలు

**ఉప్పల్, నవంబరు 11 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రామంతాపూర్ జరిగిన కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని, రామంతాపూర్ డివిజన్‌ను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ప్రజలకు సేవచేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తవిడబోయిన గిరిబాబు, తౌఫిక్, సుర్వి మురళీగౌడ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే : మల్‌రెడ్డి



బాటసింగారంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్‌రెడ్డి రంగారెడ్డి



మహిళకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తున్న మల్‌రెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్, నవంబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇబ్రహీంపట్నంలో గెలిచేది తానేనని మల్‌రెడ్డి రంగారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం ఆయన అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని బాటసింగారం, జాఫర్‌గూడ, పిగ్లిపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దెదిగడం ఖాయమన్నారు. కేసీఆర్, ఆయన మంత్రివర్గంలోని మంత్రులకు తోడు ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ దోచుకునే మార్గన్ని ఎంచుకున్నారని మండిపడ్డారు. ఇబ్రహీంపట్నంలో దశాబ్దానికి పైగా కిషన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నా... సమస్యలు ఎక్కడికక్కడే గాలికి వదిలేశారని తెలిపారు. ఉద్యోగాలు, ఉపాధిఅంటూ ఉపన్యాసాలు చేస్తున్న ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎంత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో చెప్పాలన్నారు. మున్సిపాలిటీలలో మురుగు సమస్య పరిష్కారంకాలేదని, గ్రామల్లో మౌళిక వసతులపై దృష్టి సారించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల వరకు అప్రమత్తంగా ఉండాలని, అధికార పార్టీ నాయకులు బౌతిక దాడులకు దిగడం, అధికారాన్ని వినియోగించి ఇబ్బందులకు గురిచేయడం చేస్తుంటారని అన్నింటినీ ఎదురించి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషిచేయాలన్నారు. ప్రజలు విచక్షణతో ఆలోచించి చేయిగుర్తుకు ఓటువేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. పెద్దఅంబర్‌పేటలో నాయకులు గంట లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిక...**

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుత్బుల్లాపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి రాములు శనివారం ఎంపిటిసి భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో అతని అనుచరులతో చేరారు. అదేవిధంగా జాఫర్‌గూడ గ్రామంలోని బిజెపి, బిఆర్ఎస్ పార్టీకి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఉప్పల్‌లో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం : బండారి లక్ష్మారెడ్డి



మిర్చిలు వేస్తూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి తదితరులు



ఎన్నికల ప్రచారంలో భాగంగా లక్ష్మారెడ్డికి బ్రహ్మరథం పడుతున్న మహిళలు

**ఉప్పల్, నవంబరు 11 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయం ఖాయమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రామంతాపూర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, శారధనగర్, ఆనంద్‌నగర్, భరత్‌నగర్, శాంతినగర్, నేతాజీనగర్, గాంధీనగర్, శ్రీరామకాలనీ తదితర ప్రాంతాల్లో పలువురు పార్టీ నేతలతో కలిసి భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజవర్గం పరిధిలో ఇప్పటికే ఒక దశ ప్రచారం పూర్తి చేశామని, ఆత్మీయ సమ్మేళనాలు, భారీగా చేరికలతో ఏకగ్రీవతీర్మానాలతో ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా ప్రచారం సాగిస్తున్నామన్నారు. సిఎం కెసిఆర్ చేపడుతున్న సంక్షేమ పధకాలను ప్రతి ఒక్కరికి అందించే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని, మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న, పసుల ప్రభాకర్‌రెడ్డి, సర్వ బాబుయాదవ్, బోసాని పవన్ కుమార్, సీమ అశోక్, ముత్యాల నరసింహా, మహిళా నేతలు మంజుల, తిప్పని సంపత్, నరసింహారెడ్డి, రఫీక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**బీరప్పగడ్డలో లక్ష్మారెడ్డికి బ్రహ్మరథం...** చిలుకానగర్ డివిజన్, బీరప్పగడ్డ నుండి ప్రారంభమయిన ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెలే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. అన్నపూర్ణకాలనీ, శ్రీనగర్‌కాలనీ, మజీద్‌కాలనీ, మండే మార్కెట్, మీదుగా కొనసాగుతున్న క్రమంలో, జైకేసీఆర్, జై బిఎల్ఆర్ నినాదాలతో, పూలు జల్లుతూ, శాలువాలతో సత్కరిస్తూ, బొట్టుపెట్టి, హారతులు పడుతూ డివిజన్ ప్రజలు బండారి లక్ష్మారెడ్డికి బ్రహ్మరథం పట్టారు. ఈ నేపథ్యంలో లక్ష్మారెడ్డి మహిళాసోదరీమణుల ఆశీర్వాదంతో, బిఆర్ఎస్ సైనికులతో కలిసి రెట్టింపు ఉత్సహంతో ముందుకు సాగుతూ, ఒక్కప్పటి తెలంగాణ పరిస్థితిని, కేసీఆర్ నాయకత్వంలో ఇప్పటి తెలంగాణలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, మేనిఫెస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ భారీ ఎత్తున ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత పలువురు చిలకనగర్ డివిజన్ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే మీలో ఒకరిగా సమస్యలు పరిష్కరిస్తా : సామ రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి

**వనస్థలిపురం, నవంబర్ 11 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలప్రచారంలో భాగంగా వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వరరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు నూతి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ.. స్థానికుడినైన తాను నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో మీలో ఒకడిగా, ఈ గడ్డ బిడ్డను, మీ బిడ్డనని ఎలాంటి సమస్యలు వచ్చిన మీ బిడ్డగా పరిష్కరిస్తానని తెలిపారు. ఎల్‌బినగర్‌లో గెలిచి జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో ఉండడానికి నేను కల్వకుంట్ల కుటుంబం కింద జండా పట్టుకోలేదని నేను పట్టుకున్నది బీజేపీ ఖాషాయ జెండా అని, ప్రధాని మోడీ మార్గంలో నడిచే కార్యకర్తనని, బీజేపీ పార్టీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ నినాదంతో పని చేస్తుందని అన్నారు. ఎల్‌బినగర్‌లో బీజేపీ గెలిస్తే సామ రంగారెడ్డి మీ సోదరుడు గెలిచినట్లు అని రాష్ట్రంలో బిసి ముఖ్యమంత్రి అవుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ పెద్దలు కలసి సంఘీభావం తెలిపారు.

## ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం ఇవ్వండి : కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి



ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న మైనంపల్లి హన్మంత్‌రావు

**నేరెడ్‌మెట్, నవంబర్ 11 ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని మల్కాజిగిరినియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని నేరెడ్‌మెట్ డివిజన్ మహబోధి ఫంక్షన్‌హాల్‌లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నిరుపేద, మధ్యతరగతి ప్రజలు అభివృద్ది చెందడం జరిగిందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజల ఇంతకుముందే అభిమానించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మెనిఫెస్టోలో 6 పథకాలను పేదలకు తప్పకుండా అందిస్తామన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పేదలకు ఎటువంటి న్యాయం చేయలేదని అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేసి ఇప్పుడు పేదలకు కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టామని చెప్పడం సమంజసం కాదన్నారు. ఈ నెల 30వ తేదీనా జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు కుమార్, రాజు, నర్సింగ్‌రావు, భీమ్‌రాజ్, అంజి, నవీన్, వెంకటేష్, చంద్రకళ, నాయకులు ఎస్పార్ ప్రసాద్, చెన్నారెడ్డి, జిఎన్‌వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, ఆర్వరాజు, ఇంద్ర, ప్రియదర్శిని, సంతోష్, రాందాస్, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యునిగా శ్యామ్‌సుందర్

**సరూర్‌నగర్, నవంబర్ 11 ప్రభాతవార్త:** బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యునిగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 28వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ క్రరె శ్యామ్ సుందర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేసి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ తన నియామకానికి సహకరించిన బొక్క నర్సింహారెడ్డికి, కీసర గోవర్ధన్‌రెడ్డి, పెండ్యాల నర్సింహులకు కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో అందెల గెలుపు కోసం పని చేస్తామని పేర్కొన్నారు.

## శ్రీపురం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వేణుగోపాలరావు



నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు

**మలక్‌పేట, నవంబర్ 11 ప్రభాతవార్త :** మూసారాంబాగ్ డివిజన్ శ్రీపురం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గండవరం వేణుగోపాలరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అహ్మద్‌భాషా, గిరిధర్, ప్రధాన కార్యదర్శిగా జి.వి. రామారావు, జాయింట్ సెక్రటరీగా కొండారెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీగా భవానీశంకర్, కార్యవర్గ సభ్యులుగా రాజేందర్, ఉమామహేశ్వరరావు, మధుసూదన్, కె.మధుసూదన్, కార్తీక్, పవన్‌కుమార్, మనోబావే, భారతి, శ్రీనివాస్, శ్రీనివాస్‌గుప్తలు ఎన్నికయ్యారు. శనివారం నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ కాలనీవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.

## బీఆర్ఎస్ విజయం సాధిస్తుందన్న భయంతోనే రాళ్ల దాడులు



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**హయత్‌నగర్, నవంబరు 11 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నంలో మరోసారి బీఆర్ఎస్ విజయం సాధిస్తుందన్న అక్కసుతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ ర్యాలీపై రాళ్లు రువ్వారని పార్టీ మున్సిపాలిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి పాశం దామోదర్, మాజీ అధ్యక్షుడు కంచర్ల సత్యనారాయణరెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై రాళ్లదాడిని నిరసిస్తూ శుక్రవారం రాత్రి పెద్దఅంబర్‌పేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి నామినేషన్ అనంతరం శాంతియుతంగా ర్యాలీగా వస్తుండగా... తమ బలగాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు రాళ్లదాడికి దిగారన్నారు. అయినప్పటికీ తమ ఎమ్మెల్యే, ఆయన కుమారుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి ఓర్పుతోనే ఉన్నారన్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చూస్తు ఊరుకోరని తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కళ్లెం ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోని భాస్కర్‌గౌడ్, బాలకృష్ణ, నాయకులు నగేష్, సత్తార్‌పాషా పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లోకి వలసలు : మంత్రి సబిత



మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

**ఎల్‌బినగర్, నవంబరు 11 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు వస్తున్నారని విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. మహేశ్వరం నియోజకవర్గ మరో హైటెక్ సిటీగా మారుతుందని లక్షలాదిమందికి ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. అభివృద్ధి తన మంత్రమని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి బిఆర్ఎస్ పార్టీకి అవకాశం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర బలహీనవర్గాలది : మధుయాష్కీగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మధుయాష్కీగౌడ్

**ఎల్‌బినగర్, నవంబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో బడుగు బలహీన వర్గాల ప్రజలది కీలక పాత్ర ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కిగౌడ్ అన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ కార్యకర్తలపై బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. ఎవరి బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భయపడేది లేదన్నారు. ఆస్తులు కాపాడుకోవడం కోసమే పార్టీ మారిన నాయకులకు ప్రజలు బుద్ధిచెప్పాలన్నారు. యాదవ కులస్థులు బర్లు కాచుకుంటూ బతుకుతున్నారని, మంత్రి తలసాని కుమారులు మాత్రం రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ద్వారా బీసీ డిక్లరేషన్ ప్రకటించడం జరిగిందని దీంతో ఇతర పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత కెసిఆర్ బడుగుబలహీన వర్గాలను అణిచివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ సబ్‌ప్లాన్‌ద్వారా సంవత్సరానికి రూ.20వేల కోట్లు కాంగ్రెస్ ఖర్చు చేయబోతుందని ప్రకటించారు. బలహీన వర్గాలకు మంత్రిత్వశాఖ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని అన్నారు. అర్హులైన బీసీ విద్యార్థులకు రూ.10 లక్షల వరకు లోన్ ఇస్తామన్నారు. ఎల్బీనగర్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల మద్దతుతో విజయం సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు.

## స్వగ్రామం జిల్లెలగూడలో బిఎస్‌పి అభ్యర్థి కొత్త మనోహర్‌రెడ్డి ప్రచారం



బిఎస్‌పికి ఓటు వేయాలని కోరుతున్న కొత్త మనోహర్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 11 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం నుండి బిఎస్‌పి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్ కొత్త మనోహర్‌రెడ్డి మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని తన స్వగ్రామం జిల్లెలగూడలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాత గ్రామంతో పాటు పలు ప్రాంతాల్లో పాదయాత్రల ద్వారా పర్యటించి ఓటర్లను కలిసి ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. కెఎంఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాననీ ఇళ్లు లేని వారికి తన స్వంత భూమి నుండి స్థలాలు ఇచ్చామనీ అదే విధంగా పేదల పెళ్ళిల్లకు పుస్తె మెట్టెలు, గృహోపకరణాలు ఇచ్చి సాయం చేశామని తెలిపారు. ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇస్తే సేవ కార్యక్రమాలను విస్తృతపరుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన భీమిడి చంద్రపాల్‌రెడ్డి



కండువా వేస్తున్న మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 11 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ పాత గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు భీమిడి చంద్రపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. స్థానిక బడంగ్‌పేట్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన బడంగ్‌పేట్ మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు చిగిరింత నర్సింహారెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి చంద్రపాల్‌రెడ్డికి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి : రావుల

**ఉప్పల్, నవంబరు 11 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని పార్టీ ఇంచార్జీ రావుల శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ కెకెఆర్ గార్డెన్‌లో జరిగిన ఉప్పల్ డివిజన్ బూత్ కమిటి నేతల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ మేనిఫెస్టో, గత పదేళ్లలో సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యకర్తలు కృషి చేసి, పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. ఉప్పల్‌లో బిఆర్ఎస్ ప్రచారంలో ముందజలో ఉందని, పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ కార్యక్రమంలో నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, అరటికాయల భాస్కర్, పి.జితేందర్‌రెడ్డి, ఆకుల మహేందర్, పోగుల దయాకర్‌రెడ్డి, పిల్లి నాగరాజు, మధుసూధన్‌రెడ్డి, ఆన్య బాలకృష్ణ, నరసింహారెడ్డి, నర్సిరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, అర్జున్, రాణిరెడ్డి, అనిత, భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.